
# త్రిల్లింగ్ కథలు

# ఆటల్లో అరటిపండు!

ఎమ్బీయస్ ప్రసాద్




"ఒరేయ్! నువ్వు ధైర్యంగా వెళ్లగలవా? ఏమాత్రం కష్టంగా ఉన్నా చెప్పు, ఈ గేమ్ మానేద్దాం!" అన్నాడు మనోజ్, సుబ్బారాయుడు కారు స్టార్ట్ చేస్తూండగా.

ధీమాగా నవ్వడం ద్వారానే అతనికి జవాబు చెప్పి కారు తలుపు అద్దాలు మూసేశాడతను. కారు వేగం పెంచుతూ, 'నేను పాత సుబ్బారాయుడి ననుకున్నావేమో, నీలా ఆడవాళ్లను వలలో వేసుకోలేనేమో గానీ, ధైర్యంలో నీకు తీసిపోనురా, మనోజ్!' అనుకున్నాడు కారు వంతెనపై మంటల్లో ప్రవేశిస్తుండగా.

వంతెనకివతల నిలబడ్డ మనోజ్ కంగారుపడ్డాడు 'వీడు గొప్పలకు పోయి రిస్క్ తీసుకుంటున్నాడు. నేనైతే మేనేజ్ చేయగలను కానీ, వీడేదో పొరబాటు చేసి నెత్తిమీదకు తెచ్చుకునేట్టున్నాడు'అని. తను, సుబ్బారాయుడు చిన్నప్పటినుంచీ కలిసి తిరిగినవాళ్లే. హైస్కూల్లో ఉండగా తను, రంగడు, బ్రజేష్ అనే మార్వాడీ కుర్రాడు కలిసి క్లాసు పిల్లల దృష్టిలో హీరోలుగా, టీచర్ల దృష్టిలో అల్లరిమూకగా తిరిగేరోజుల్లో సుబ్బారాయుడు వెనకాల వెనకాలే తిరిగేవాడు. పొట్టిగా, బక్కపలచగా, నీరసంగా కనబడే సుబ్బారాయుణ్ని తమ జట్టులో చేర్చుకోడానికి ఇష్టపడలేదు. కానీ డబ్బున్నవాళ్లబ్బాయి కాబట్టి వాడు అవీ ఇవీ కొనిపెట్టి తమ స్నేహాన్ని కొనుక్కున్నాడు.

తమ వెంట తిరగడం సుబ్బారాయుడికి గొప్పగా ఉండేది. "మీ ముగ్గురూ త్రీ మస్కిటీర్స్‌రా, నేను డీ ఆర్టగ్నాన్‌ని. నన్ను ఫోర్త్ మస్కిటీర్‌గా చేర్చుకోండిరా!" అని బతిమిలాడేవాడు. "నీ ముఖానికి ఆర్టగ్నాన్ ఒకటి! నువ్వు ఆరో వేలులాంటివాడివి. ఆటల్లో అరటిపండులాంటివాడివి!" అని ఉడికించేవాళ్లు తాము. అయినా సుబ్బారాయుడు ఏమీ అనుకునేవాడు కాదు. తాము చేసే సాహసకృత్యాలకు సాయపడి అవన్నీ తనే చేసినట్లు తృప్తిపడేవాడు. లంక దాకా ఈదుకుంటూ పోయి అక్కడ వండుకుతినడం, అర్ధరాత్రి శ్మశానంలో నల్లదుప్పట్లు వేసుకుని కూర్చుని వచ్చేపోయేవాళ్లను హడలగొట్టడం, గడ్డివాములు తగలేసి పరిగెత్తుకు వచ్చేయడం ఇలాంటి మోటు పనుల్లో సాహసం



మాట చెప్పాల్సి వస్తే రంగడిదే సాహసం.

తన విషయంలో సాహసం అంటే ఏలాంటి ఆడపిల్లైనా సరే, భయం లేకుండా పరిచయం చేసుకోవడం, ఆ పరిచయాన్ని సాధ్యమైనంత దూరందాకా తీసుకుపోవడం, రౌడీల చెల్లెళ్ళయినా సరే తనకు భయం ఉండేది కాదు. వాళ్ల అన్న వచ్చి అడిగినా, "అబ్బే, నన్ను ఏడిపించింది ఈ కుర్రాడు కాదు, ఇంకోడు!" అని అబద్దాలు చెప్పి తనను రక్షించేవారు. ఆడవాళ్ల దగ్గర తన మాజిక్ అలాంటిది. ఏ మాజిక్, ఏ సాహసం లేని సాదా సీదా మనిషి సుబ్బారాయుడు. అలాంటిది వీడు ఇవాళ...

"ఒరేయ్! ఫ్లాష్‌బాక్ ఆపు! నేను వచ్చేశాను. ఇక ఈసారి వంతు నీది!" అంటున్నాడు సుబ్బారాయుడు.

మనోజ్ తన ఆలోచనలకు అడ్డుకట్ట వేసి, "థాంక్ గాడ్! నీకేం కాలేదు కదా!" అన్నాడు ఆదుర్దాగా సుబ్బారాయుడి ఒళ్లు తడుముతూ.

సుబ్బారాయుడు దులిపేసుకుంటూ, "ఏడిశావులేవోయ్! ముందు నువ్వు కారెక్కు. ఆలస్యమైన కొద్దీ మంటలు పెరిగిపోతాయి!" అన్నాడు అభిమానం ఉట్టిపడుతూండగా.

కారు చీకటిలో తన కారులో మనోజ్ మంటల్లోకి దూసుకువెళ్తుండగా సుబ్బారాయుడు చిరునవ్వు నవ్వుకున్నాడు. 'తమ ఇద్దరిలో ఎవరు ఉండాలో, ఎవరు ఉండక్కర్లేదో తేల్చవలసినది ఈ మంటలే!' అనుకున్నాడు. వంతెన మీద మంటలు రగలించడం, ఒకళ్ల తర్వాత ఒకళ్లు కారులో మంటల గుండా వెళ్లడం, వంతెన ఆ చివరికి చేరి మళ్లీ తిరిగి రావడం. ఈ లోపున కారు మంటల్లో మాడి, మసైపోతే దానితోబాటు చావడం! ఇదీ ఆట. మంటలు ఎంత ప్రమాదకరమైనవి అన్నది ఆ టైముకి వీచే గాలి ఉధృతి, పడే వానజల్లు తీవ్రత, కారు వేగం ఇత్యాది అనేక విషయాల మీద ఆధారపడి ఉంటుంది. విరామం లేకుండా ఒకే కారు నుపయోగిస్తూ ఒకరి తర్వాత ఒకరు వెళ్తారు కాబట్టి ఎవరి అదృష్టం ఎలా ఉంటుందో చెప్పలేం. కారు క్రమేణా దెబ్బతింటూ ఉంటుంది కాబట్టి ఎవరి టర్న్‌లో పేలిపోతుందో తెలియదు. పూర్తి లక్ ఫాక్టర్. చావుకి వెరవనప్పుడే ఇలాంటి ఆట ఆడాలి.

ఈ ఆట ఐడియా రంగడిది. విశాఖ ఉక్కు ఉద్యమం టైములో కనిపెట్టాడు. స్కూలు ఎగ్గొట్టి ఈ కొండల మధ్య ఉన్న ఇదే వంతెన దగ్గరికి వచ్చారు తామందరూ. చిన్న వంతెన. పెద్దగా ఎవరూ ఉపయోగించరు. మిట్టమధ్యాహ్నం అక్కడకు చేరారు. పెయింట్ పట్టుకొచ్చి వంతెన మీద పోశారు. నిప్పు ముట్టించి మంటలు రేపారు. మార్వాడీ కుర్రాడు బ్రజేష్ వాళ్ల నాన్న కారు కొట్టుకొచ్చాడు. ఎవడికీ డ్రైవింగ్ రాదు అప్పట్లో. అయినా సరే, ఒకళ్ల తర్వాత ఒకళ్లు . వాళ్ల ముగ్గురి వంతూ అయింది. సరిగ్గా తన వంతు వచ్చేసరికే అక్కడ ప్రత్యక్షమయ్యాడు పోలీసు. ఊరికి చివర, ఈ కొండల్లో కూడా గస్తీకి వస్తాడని ఎవరూ ఊహించలేదు.

"ఏం నాయనా, వంతెన తగలేస్తున్నారు? రైళ్లు, బస్సులు అన్నీ అయిపోయాయా?" అన్నాడు లాఠీ ఝుళిపిస్తూ.

"కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా..." అంటూ తను ఏదో అనబోయాడు.

"ఈ వంతెన రాష్ట్రప్రభుత్వానిదేలే! అయినా ఇవి తగలేస్తే విశాఖ ఉక్కు ఫాక్టరీ వస్తుందా?" అంటూనే కారుకేసి చూసి, "కారు ఏమిటి ఇలా అయింది? మంటల్లో తగలేస్తున్నారా? ఎవడి కారు దొబ్బుకొచ్చారు?" అంటూ మనోజ్ కాలర్ పట్టుకున్నాడు.

ఇక తను ఆట గురించి చెప్పక తప్పలేదు. అంతా విని, "ఒళ్లు బలిసి ఉన్నార్రా, నాయాళ్లారా! మిమ్మల్ని నలుగురినీ కలిపి ముద్ద చేసినా ఒక డీసెంట్ కుర్రాడు తయారవ్వడు. పనికిమాలిన ఆటలు కాకపోతే ... చదువూ, సంధ్యా చూసుకోకూడదూ? ఈ క్షణాన మిమ్మల్ని అరెస్టు చేసి బొక్కలో తోయగలను. కానీ వెంటనే విద్యార్థులపై పోలీసు జులుం అంటూ ఇంకో ఉద్యమం లేవదీస్తారు. మిమ్మల్ని కాదు, మిమ్మల్ని కన్నవాళ్లని అనాలి. అయిదు నిమిషాల టైము ఇస్తున్నాను. ఆరో నిమిషంలో మీరిక్కడ కనబడ్డారా, మీ అందర్నీ ఆ కారు ఎక్కించి వంతెన మధ్యన నిలబెడతాను. కాలి చావండి, వెధవల్లారా!" అంటూ ఆ మంటల్ని ఆర్పడానికి వెళ్లాడు.

ఇవాళ అలాంటి పోలీసు కానిస్టేబులు ఎవరూ వచ్చి ఆపే ప్రమాదం లేదు. అదే వంతెన. వాడకం మరీ తగ్గిపోయింది. ఈ కొండల్లో ఇంతకు ముందు ఉండే జనావాసం కూడా ఇంకా తగ్గిపోయింది. చుట్టూ చిమ్మచీకటి. కొద్ది కొద్దిగా వాన. ఎవడొస్తాడు? వచ్చినా ఎవడు తమను ఆపగలడూ? ఆ రోజైతే తాము స్కూలు కుర్రాళ్లు. ఈ రోజు తను నగరంలోనే చెప్పుకోదగ్గ పారిశ్రామికవేత్త. తను కనబడితే సలాం కొట్టి వెళ్లిపోవాల్సిందే కానీ ఏ పోలీసూ తనను ఆపే ప్రయత్నం చేయడు.

రెండో రౌండ్లో సుబ్బారాయుడు వెళ్లినప్పుడు మనోజ్ దేవుడికి దణ్ణం పెట్టుకున్నాడు 'వీడికేమీ కాకుడదు' అని. ఇదివరకటి మనిషి కాదు వీడిప్పుడు. వీడిమీద ఎన్నో కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. చదువులో సామాన్యంగానే ఉండేవాడు. ఏదోలా బియ్యే పూర్తి చేశాడు. వాళ్ల నాన్న తప్పదురా బాబూ అన్నట్టు

వాళ్ల కంపెనీకి వచ్చి కూర్చోమన్నాడు. అక్కడ అప్రెంటిస్‌గా పనిచేసేటప్పుడే సుబ్బారాయుడి ప్రతిభ బయటపడింది. అకౌంటింగ్‌లో వాడు సూచించిన మార్పులు, మార్కెటింగ్‌లో వాడికి వచ్చిన కొత్త ఐడియాలు... ఇవన్నీ కంపెనీని విజయపథంలో నడిపించాయి. ఇక సుబ్బారాయుడికి ఎదురే లేకపోయింది. తండ్రి పక్కకు తప్పుకుని కంపెనీ పగ్గాలు వాడి చేతికి అప్పగించాడు. ఊళ్లో ముఖ్యమైన వ్యక్తుల్లో ఒకడిగా సుబ్బారాయుడు అవతరించాడు.

కెరియర్ విషయంలో ఇంత పైకి వచ్చినా అమ్మాయిల విషయంలో మాత్రం సుబ్బారాయుడు వెనకబడే ఉన్నాడు. వాడి స్థాయి మారింది కానీ, రూపం మారలేదుగా. అందమైన అమ్మాయిలెవరూ వాణ్ని వరించలేదు. వాడి ఆస్తిని వరించారు. వాడు చూడబోతే లావణ్యను వరించాడు. పెళ్లి చేసుకోమని ప్రాధేయపడ్డాడు. లావణ్య మోడలింగుకై వచ్చి పరిచయమైంది వాడికి. డబ్బు లేని కుటుంబం నుంచి వచ్చినా సుబ్బారాయుడిని పెళ్లి చేసుకోవడానికి ఒప్పుకోలేదు. 'నాకు మనిషి నచ్చలేదు' అంది నిక్కచ్చిగా. అప్పుడు వాడి తరఫున రాయబారం వెళ్లింది తనే. "ఆడవాళ్లు నీ మాట వింటార్రా. నువ్వే కాస్త నచ్చచెప్పాలి!" అంటూ తనను తరిమాడు సుబ్బారాయుడు. వాడి నమ్మకం వమ్ము కాలేదు. "మనిషి బాహ్యరూపం కంటే అంతరంగం ముఖ్యం!" అని తను లెక్చరర్లు దంచితే లావణ్య పెళ్లికి ఒప్పుకుంది.

ఎట్సెట్రా, అదీ తాను ఆనాడు అనుకున్నది తర్వాత తెలిసివచ్చింది. లావణ్య తన మీద వలపు పెంచుకుందనీ, తనకు దగ్గరయ్యే అవకాశం కోసమే సుబ్బారాయుడితో పెళ్లికి ఒప్పుకుందని, పెళ్లయిన ఆర్నెల్లకి తనకు చేరువవడానికి లావణ్య ప్రయత్నించినప్పుడు చెప్పేశాడు "నేను సుబ్బారాయుడికి ద్రోహం చేయను!" అని. "అయితే అతనికి విడాకులిచ్చేస్తా. దెబ్బకి మీ ఫ్రెండు ఆత్మహత్య చేసుకుంటాడు నీ కారణంగా!" అని బెదిరించింది. ఆ బెదిరింపుకే లొంగాడో, లావణ్య హొయలకే లొంగాడో ఓ బలహీన క్షణంలో సరే ననేశాడు. ఆ తర్వాత సరాసరి బ్లాక్‌మెయిల్‌కే దిగిందామె. తను దూరమవుదా మనుకున్నప్పుడల్లా "ఇదిగో, ఈ ఫొటోలు సుబ్బారాయుడికి చూపిస్తా! మిత్రద్రోహం భరించలేక గుండాగి చస్తాడు!" అంటూ తనతో సంబంధం కొనసాగేలా చూసింది.

"ఈ మనోజ్‌గాడిలో ఏ ఆకర్షణ ఉందనో అందరూ వీడంటే పడి ఛస్తారు!" అనుకున్నాడు సుబ్బారాయుడు సిగరెట్టు ముట్టిస్తూ. వీడికేదో అదృష్టరేఖ ఉంది. ఇప్పుడు కూడా చూడు, వానజల్లు పెరిగింది. వాడి టర్న్ వచ్చేసరికి మంటల ఉధృతం కూడా తగ్గింది. ఏ ప్రమాదం లేకుండా తిరిగి వచ్చేస్తాడు అనుకున్నాడు సుబ్బారాయుడు మనోజ్ కారు మళ్లీ మంటల్లోకి వెళ్తూండగా. హైస్కూలులో ఉండగానే మొదలెట్టాడు వెర్రివేషాలు. కాలేజీలో పక్కానికి వచ్చాడు. చదువు అబ్బక ఉద్యోగం రాలేదు కానీ తిండికి లోటు రాకుండా చూశారు వాడి ప్రియురాళ్లు. డబ్బున్నవాళ్ల కూతుళ్లు, పెళ్లాలు ఒకరని ఏమిటి? ఎవరో ఒకరు ఆదుకుంటారు వాడిని. 'నా దగ్గర ఉద్యోగం ఇస్తాను చేరరా!' అని ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. "ఫ్రెండ్ దగ్గర ఉద్యోగం చేయకూడదు. అది నా ప్రిన్సిపల్!" అంటాడు. రంగడు, బ్రజేష్‌కి కూడా అదే సమాధానం.

వాడి గర్ల్‌ఫ్రెండ్ ఒకమ్మాయి పెట్టుబడి పెడితే బిజినెస్ చేశాడు. కానీ కుదురేదీ? టైపిస్టుని లేవదీసుకుపోయాడు. షాపు మూతపడింది. సరిగ్గా తన పెళ్లి టైము. సంధానపరచినవాడు వీడే. పెళ్లికి తప్పకుండా ఉంటానన్నాడు. చూస్తే రాలేదు. ఏమని ఆరా తీస్తే టైపిస్టుగా పెట్టుకున్న గోవా అమ్మాయిని తీసుకుని ఉడాయించాడు. ఆ పట్టున ఏడాదిన్నర కలిసి కాపురం చేశాడు బొంబాయిలో. ఆ తర్వాత మళ్లీ కథ మామూలే. తిరిగి వచ్చేశాడు. ఎవరు కనబడితే వాళ్లతో పోతూ ఉంటాడు. మూడేళ్ల క్రితం ఓ అరవ అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని హడావుడి చేశాడు. రెండున్నరేళ్ల పాటు కలిసి ఉన్నారు. మళ్లీ ఏమయిందో, వ్యవహారం చెడిపోయింది. ఎప్పటిలాగానే రోడ్డున పడ్డాడు. కొత్త వ్యాపారం. కొత్త నష్టాలు. కోర్టుదాకా వెళ్లబోతూ ఉంటే రంగడు డబ్బు కట్టి బయటకు పడేశాడు.

"రంగడి గురించి ఆలోచిస్తున్నావా?" అన్నాడు మనోజ్ భుజం తట్టి.

"అప్పుడే వచ్చేశావా?" అన్నాడు సుబ్బారాయుడు ఆలోచనల్లోంచి బయటపడి.

"వర్షం ఎక్కువైంది. మంటలు చల్లారిపోయాయి. ఆట ఆపేద్దాం!" అన్నాడు మనోజ్ తల విదిలిస్తూ.


"ఛ! ఛ! ఆపేస్తే మన మిత్రులకు సరిగ్గా అంత్యక్రియలు జరపనట్టే లెక్క! బ్రజేష్, రంగడి ఆత్మలు ఎంత ఘోషిస్తాయో తలుచుకుని చూడు!" అన్నాడు సుబ్బారాయుడు చెట్టుకిందకు నడుస్తూ. ఆర్నెల్ల వ్యవధిలోనే వాళ్ల మిత్రులిద్దరూ చనిపోవడం జరిగింది. ఇన్‌కమ్‌టాక్స్ రెయిడ్ జరుగుతూండగా బ్రజేష్‌కి హార్ట్ ఎటాక్ వచ్చింది. ఆ రోజు రంగడు ప్రపోజ్ చేశాడు. "బ్రజేష్ ఆత్మశాంతికి గాను మనం హైస్కూల్లో ఉండగా చేసిన పనుల్లాంటిది ఏదో ఒకటి చేయాలి!" అని కాళ్లూ, చేతులూ కట్టేసుకుని స్విమ్మింగ్ పూల్‌లో డైవ్ చేద్దామన్నాడు. అన్నాడు కానీ అది కార్యరూపం ధరించేలోగా పదిరోజుల క్రితమే ట్రెయిన్ ఏక్సిడెంట్‌లో పోయాడు. వాడి దహనం అవుతూండగానే సుబ్బారాయుడు అన్నాడు "ఒరే మనోజ్! ఈసారి ఇద్దరి ఆత్మశాంతికీ ఏదో ఒకటి చేయక తప్పదురా! ఆలస్యం చేస్తే మనం కూడా పోతాం!" అని. అన్నట్టుగానే పది రోజులు తిరక్కుండానే ఈ గేమ్ ప్లాన్ చేశాడు.

చుట్టూ చీకటి. దూరాన గుబురుగా ఉన్న చెట్లు. గుడిసెలు కూడా లేని కొండలు. మంటల్లో-కాగి కాగి అలసట తీర్చుకుంటున్న కారు. చెట్టుకింద మిత్రులిద్దరూ సిగరెట్లు కాల్చుకుంటూ నిలబడ్డారు వంతెనమీద తగ్గుముఖం పట్టిన మంటల్ని చూస్తూ.

"మనోజ్! ఊరు వదిలిపెట్టి వెళ్లిపోతున్నావుట?" అన్నాడు సుబ్బారాయుడు హఠాత్తుగా.

"అవున్రా. మళ్లీ తిరిగి వచ్చే ఉద్దేశ్యం లేదు. మనం నలుగురం కలిసి పెరిగాం. అప్పుడే ఇద్దరు పోయారు. మనస్సు విరిగిపోయింది..."

"కొయ్, కొయ్! ఈ ఊళ్లో అమ్మాయిలందరూ అయిపోయి ఉంటారు. ఇంకో



ఱరిమీద పడుతున్నావు..." అన్నాడు
ుబ్బారాయుడు మనోజ్ వీపు చరుస్తూ.

"ఛ..ఛ..! అమ్మాయిల ప్లాకు
ుయిపోవడమంటూ ఉండదురా. కొత్తగా
ట్టుకొస్తూనే ఉంటారు. ప్రయత్నం చేసుకున్నవాడికి
సుకున్నంత మహదేవా అని..." గట్టిగా నవ్వాడు
ునోజ్.

సుబ్బారాయుడు కూడా కాసేపు నవ్వి,
ుగాక "జోక్స్ ఎపార్ట్, డబ్బేమైనా కావలిస్తే చెప్పరా
ర్దుతాను. నీ వ్యాపారం దెబ్బతిన్నట్టుంది. ఊరు
దిలి వెళ్లిపోక, వేరే ఎక్కడికి వెళ్లినా కొత్త వ్యాపారం
ెట్టడం కష్టం. నా ప్రాడక్ట్ ఏజన్సీ ఏదైనా అప్ప
ుగుతాను. అది కాదంటే కారణం చెప్పు, నీ దారిన
న్ను వదిలేస్తాను!" అన్నాడు సుబ్బారాయుడు
ుప్యాయంగా.

'కారణం నువ్వేనని ఎలా చెప్పను?'
ునుకున్నాడు మనోజ్. 'నీ భార్య నన్ను
దిలిపెట్టదు. ఓ రాత్రి వ్యవహారాలు నేనెన్ని నడిపినా
ీ అనుకోదు. కానీ ఎవరితోనైనా ఎక్కువ రోజులు
ాపురం పెట్టానంటే చాలు, పొసెసివ్
ుయిపోతుంది. ఇదివరకు గోవా అమ్మాయితో,
ుమధ్య అరవ అమ్మాయితో కాపురం పెట్టేసరికి
ది చెడగొట్టేవరకు నిద్రపోలేదు. 'వాళ్లను
దిలేయకపోతే సుబ్బారాయుడికి మన వ్యవహారం
ురించి నేనే చెప్పేస్తా' అంటూ బ్లాక్ మెయిలింగ్.
ుతో సరిగ్గా కాపురం చేయడంలేదు. నీ జీవితాన్ని
ుర్భరం చేస్తోంది. నేను దరిదాపుల్లో ఉంటే నీ
ంసారం బాగుపడటం కల్ల. అందుకే, అందుకే నీ
్నేహాన్ని, సహాయాన్ని కాదని దూరంగా
ెళ్లిపోతున్నాను' అనుకున్నాడు మనోజ్ తనలో
ానే. పైకి మాత్రం "నీకు దూరంగా
ెళ్లిపోతున్నానంటే ఏదో బలీయమైన కారణమే
ుంటుందని అనుకోరాదూ?" అన్నాడు.

వర్షం ఆగింది. మిత్రులిద్దరూ కలిసి పెయింట్
ంతెనమీద పోసి మళ్లీ మంటలు రగిలించారు. టాస్
ేశారు. మనోజ్ వెళ్లాలని వచ్చింది. అతను కారు
ంతెన మీదుగా వెళ్తుండగా సుబ్బారాయుడు
ునుకున్నాడు 'కారణం ఎందుకు చెప్తావురా
ాయనా, నువ్వు? నా భార్యను మరిగావు. నాకు
ెలియదేమోననుకుని భ్రమిస్తున్నావు. లావణ్యను
ూడబోతే నేను తాకితేనే కస్సుమంటోంది.
ుమిద్దరిలో ఎవరో ఒకరు మిగిలితేనే సమస్యకు
ురిష్కారం. చూస్తూ, చూస్తూ నా ప్రాణం నేను
ీసుకోలేను. ప్రాణమిత్రుడివి కాబట్టి నీ ప్రాణం
ీయలేను. అందుచేత విధినే నిర్ణయించమని ఈ
ఏర్పాటు. నువ్వు ఈ ఊరినుండి కాదు, ఈ లోకం
ునుండి వెళ్లిపోయినప్పుడే లావణ్య నాదవుతుంది.
ులా జరగనప్పుడు నేనే ఈ లోకం నుండి
తప్పుకోవాలి. మన చిన్ననాటి ఆటే మన ముగ్గురి
గురించి తీర్పు ఇస్తుంది' అనుకుంటూ బట్టలమీద
లేని దుమ్ము దులుపుకున్నాడు. మనోజ్ తిరిగి
వచ్చేవరకూ అదే ఫోజులో నిలబడ్డాడు.

"సుబ్బారాయుడూ, జాగ్రత్త సుమా! ఈసారి
పెయింట్ ఎక్కువైనట్టుగా ఉంది. మంటలు చాలా
తీవ్రంగా ఉన్నాయి. వేగంగా వెళ్లి వచ్చేయ్!" అంటూ
మనోజ్ తొందరపెట్టి అతన్ని కార్లో కూర్చోబెట్టాడు.
కారు స్టార్ట్ చేసేటప్పుడు "ఒరేయ్, కావాలని ఏ
తప్పూ చేయలేదురా! నన్ను క్షమించరా!" అన్నాడు
కానీ, ఆ మాటలు తలుపు అద్దాలు వేసుకున్న
సుబ్బారాయుడికి వినబడ్డాయో లేదో
నిర్ణయించుకోలేకపోయాడు. అతడు అతివేగంగా
కార్లో వంతెన దాటిస్తోంటే "మన సుబ్బారాయుడేనా
వీడు?" అని మనోజ్ ఆశ్చర్యపడుతూండగానే
సంభవించింది ఆ పేలుడు. వెంటనే అప్రయత్నంగా
మనోజ్ బాణంలా పరుగెత్తాడు కారు వద్దకు,
సుబ్బారాయుణ్ని రక్షించడానికి.

"సారీ, లావణ్యగారూ! మీ వారి కారు ఓ
పక్కన పేలిపోవడంతో చాలా తీవ్రంగా
గాయపడ్డారాయన. ముందే చెప్పానుగా, పెద్దగా
ఆశలు పెట్టుకోవద్దని!" అన్నాడు డాక్టర్.

"పోన్లెండి, మీరు మాత్రం ఏం
చెయగలుగుతారు? మీ చేతిలో ఉన్నది చేయడం
తప్ప!" అంది లావణ్య దుఃఖాన్ని నటిస్తూ. నిజానికి
రిమోట్‌కంట్రోల్ సాయంతో కారుని పేల్చివేసినది
తనే! ఎంత చెప్పినా మనోజ్ వినకుండా ఊరు విడిచి
వెళ్లిపోతానంటున్నాడు. సుబ్బారాయుడు సీన్లో
లేనప్పుడు మనోజ్ తనను తప్పక పెళ్లాడతాడు.
కానీ సుబ్బారాయుడు లేకపోవడమనేది ఎలా
సంభవం? అని ఆలోచిస్తూ ఉండగానే మనోజ్
అనుకోకుండా చెప్పాడు తనూ, సుబ్బారాయుడూ
కలిసి ఆడుతున్న ప్రమాదకరమైన ఆట గురించి.
కోరి మృత్యువుని ఆహ్వానించదలచుకున్నాడు
లాగుంది భర్త. తలవని తలంపుగా వచ్చిన
అవకాశాన్ని జారవిడుచుకోదలచుకోలేదు తను. భర్త
కారుకి చిన్న బాంబు పెట్టి చీకటిలో దూరంగా
కూర్చుంది. బైనాక్యులర్స్‌తో చూస్తూనే ఉంది. భర్త
వంతు వచ్చినప్పుడు, మంటలు బాగా
చెలరేగినప్పుడు చూసి రిమోట్ నొక్కేసింది. కానీ
ఇవేమీ తెలియని మనోజ్ పరుగెత్తుకు వెళ్లి
ప్రాణమిత్రుడిని కాపాడతాడని
ఊహించలేకపోయింది. అతను కారు తలుపు
ఊడపీకి సుబ్బారాయుణ్ని బయటకు లాగడంతో
భర్త బతుకుతాడేమోనన్న సందేహం పట్టుకుంది.
కానీ డాక్టరు ఆ అనుమానాన్ని పారద్రోలాడు

"చూడగానే అనిపించింది లాభం లేదని. కానీ
ఆయన ఫ్రెండు మీద ఆశలు పెట్టుకున్నాం.
బయటకు చూడడానికి ఆయనకు పెద్దగా దెబ్బలు
తగలలేదు. పెద్దగా కాలలేదు కూడా. ఈయన్ని
రక్షించబోయి ఆయన ప్రాణం మీదకు
తెచ్చుకున్నాడు. ఆ ఉపకారమైనా అతన్ని
కాపాడుతుందనుకున్నాం... "

"మనోజ్ ఎలా ఉన్నాడు డాక్టర్?" అడిగింది
లావణ్య ఆదుర్దాగా.

"అతనూ దక్కలేదు. చిత్రమేమిటంటే
ఇద్దరూ సరిగ్గా ఒకే టైముకి పోయారు.
చిన్నప్పటినుంచీ ఫ్రెండ్సటగా. చావులో కూడా ఆ
తోడు విడిచిపెట్టలేదులాగుంది..." డాక్టరు
చెప్పుకుంటూనే పోతున్నాడు, లావణ్య మూర్ఛిల్లిన
విషయం గమనించకుండా. ■

